# మా అన్నయ్య బి. యిడి. చదువు

ఏ తెరువు లేకపోతే బడిపంతులు బెస్ట్ అన్నారు. అక్కడికి అదొక సులభమైన పని అన్నట్టు. కాని మా అన్నయ్య బి. యిడి. చదివే అవస్థ చూస్తే అసలు బడి పంతులు ఎట్లా అవడమూ అనేది పెద్ద సమస్యగా కనపడింది.

మా అన్నయ్య బి కామ్. ప్యాసయి ఏవో కొన్ని చిన్నచిన్న ఉద్యోగాలు వెలిగించాడు. బ్రహ్మ చెప్పినదే వేదము; బుద్ధుడు చెప్పినదే నీతి అన్నట్టు—ఎవరు చెప్పెట్టారో కాని మా నాన్నగారు ఒకనాడు అమాంతంగా ఇంటికివచ్చి మా అన్నయ్యను బి. యిడి. చదివితే మాష్టరు ఉద్యోగం నుండి స్కూళ్ళ ఇనస్పెక్టరు కూడా అవచ్చని బలవంతంగా వాడిని బి. యిడి. లో చేర్పించారు. మొదటి రోజులలో చదువేమీ లేదుకాబట్టి మా అన్నయ్య మంచి హుషారుగా తిరిగేశాడు. కాని క్రమంగా పాఠాలు మొదలెట్టిన తరువాత వాడి అవస్థ చూస్తే నిజంగా నాకే చాలా జాలి వేసింది. ఎందుచేతంటే, వాడు చదివే చదువుకి చేయబోయే పనికి కొంచంకూడా సంబంధం కన్పించ లేదు. పోనీ డిగ్రీకోసం ఏ చదువైతేనేం అంటారేమో—ఆ చదువైన కొద్దిగా పరిమితి అనేది ఉంటే ఇంత గొడవ లేకపోను. ఏవో రికార్డులలో అవసరమున్నవి లేనివి

వై. సరస్వతీ దేవి

కూడా ప్రతి బొమ్మ వెయ్యాలట. కాకిఈకలు, కోడిఈకలు, ఆకులు, పువ్వులు, లతలు, లేసులు—అవీ, ఇవీ అని లేదు—ఏవైనా సరే—ప్రతిది అమాంతంగా రికార్డు లోకి ఎక్కవలసిందే. ఇవన్నీ మీకెందుకురా అని అడిగితే, వాడికే కాదు ఆ మాష్టర్లకే తెలీదు అంటాడు మా అన్నయ్య.

పోని వాడి చదువేదో వాడు చూసుకుంటే నాకు ఈ గాధ వ్రాయవలసిన అవసరమే లేకపోను. వాడికి మేం పదిమందీ ఏజంట్లుగా ఈ అర్థం లేని పనిచేసినా చాల లేదు. అందులో మా సంసారం కొద్దిగా పెద్దదేమో ఆమాత్రమైన జనం ఉన్నారు. లేని వాళ్ళ గతి ఏమైందో పెరుమాళ్ళకెరుక. బొమ్మలు, మేపులు వెయ్యడానికి వాడికి తిరుబడిలేక మా పెద్ద అన్నయ్యను దానికి ఏజెంటుగా చేశాడు. కాగితం పువ్వులు, అట్ట బొమ్మలు చెయ్యడం, అల్లికలు అల్లడం మొదలైన పనులు నాకు అంటగట్టాడు. నూలువడకడం మా అమ్మకి అప్పగించాడు. ఇంక చిన్న తమ్ముళ్లూ, చెల్లాయిల హడావుడి వేరే చెప్పనక్కర్లేదు. ఈకలు, బొమ్మలు, పోస్టు బిళ్ళలు మొదలైనవి ఎక్కడ కనపడినా సరే పట్టుకరమ్మనేవాడు. వాటి నన్నింటినీ వేరువేరుగా బొమ్మల పుస్తకాలలో అతికించడానికి ఇంకొకరిని పురమాయించాడు.

ఒకమారు మా యింటికి ఎవరో పెద్దమనిషి వచ్చారు. ఆయన చేతిలోని పుస్తకం మా తమ్ముళ్ళు, చెల్లెళ్ళ దృష్టిలో పడింది. ఆయన పుస్తకం కొంత చదివి బల్లమీద






---

వివాహం చేశారట. ఆమె ఈ ఎడబాటు సహించలేక ఆత్మహత్య చేసుకుందట. ఎంత ఘోరం!

నాకీసంగతి తలుచుకున్నప్పుడల్లా ఇప్పటికీ కళ్లవెంట నీళ్లు తిరుగుతై. చిన్నతనంలో తెలియక ఎంతతప్పు చేసింది యిప్పుడు అర్థమవుతూవుంది. 'నేను చేసినతప్పుకు, మాష్టరుగారికి కలిగించినవేదనకు, ప్రాయశ్చిత్తం లేదు' అనిపిస్తుంది ఇప్పుడు.

అది నాకు చిన్నతనం. ★

పెట్టారు. వీళ్లు మెల్లిగా ఆ పుస్తకాన్ని వేరే గదిలో మూలకి తీసికెళ్లి దాన్ని పూర్తిగా చిత్రవధ చేసి తిరిగి యథాస్థానంలో దానిని పడేశారు. ఆయన మళ్ళీ పుస్తకం తెరిచేటప్పటికి దానినిండా పెద్దపెద్ద కన్నాలు కనిపించాయి. ఏం చేస్తాడు? పాపం! సంగతంతా ఆయనకే అర్థమైంది. పుస్తకం పాడైందనే బాధతో ఆయన మా అన్నయ్య చదువుని కొద్దిగా స్తోత్రం చేసి వదలిపెట్టారు.

నిజంగా వాడు బడినుంచి ఇంటికి వచ్చాడంటే చాలు — మా కందరికీ ఏదో భయంగా వుండేది. ఎందుచేతంటే రోజురోజుకీ ఈ అర్థంలేని పని పెరిగిపోతోంది. అది వచ్చి మా అందరిమీదా పడుతోంది. ఇంత పని చేస్తూంటే వాడి మాష్టర్లు ఊరుకోకుండా వాడి బొమ్మలు బాగున్నాయని ఇంకా కొన్ని ప్రదర్శనంలో పెడతామని వెయ్యమన్నారు. ఏవో మట్టి బొమ్మలు కూడ తయారు చేయమన్నారు. పాపం! వాడు కూడ మా శ్రమ చూసి చాలా బాధపడ్డాడు. కాని ఏం చేయగలడు — వాడిని చూసి మేము, మమ్మల్ని చూసి వాడు విచారించాలే కాని. ఈ బి. యిడీ. వాళ్ళ పాట్లు అధికార్లు కొంచెం విచారించి ఈ చదువును తగ్గిస్తే బాగుండును.

వీడి పనితో ఇంట్లో ఎవళ్లకీ విశ్రాంతి అనేది ఉండేది కాదు. పెళ్లివారిలాగ ఏదో పెద్ద ఘనకార్యం చేస్తూన్నట్లు ఉండేవాళ్లం. కొంపతీసి ఇంటికి ఎవరైనా వస్తే పెద్ద చిన్న తారతమ్యం లేకుండా వారికి ఒక డ్యూటీ పడేసేవాళ్ళం. ఇంతకీ బి. యిడీ. మా అన్నయ్య చదువుతున్నాడా లేక మేమా అనిపించేది. వీడి చదువు ఎప్పుడు పూర్తి అవుతుందా — ఎప్పుడు విశ్రాంతిగా నిద్రపోదామా అని మేమందరం వెయ్యి దేముళ్లకి మొక్కుకొనే వాళ్లం.

ఎట్లా అయితేనేం — బి. యిడీ. చదువు పూర్తయిందని పించాము. కాని మాకు పట్టుకున్న సందేహమేమంటే — ఇంతకీ ఈ బి. యిడీ. లందరికీ, కనీసం ఈ పడిన శ్రమకైనా బడి పంతులు ఉద్యోగం ఇస్తారా లేదా అని. ఇంక మాత్రం మా యింట్లో ఎవళ్లూ బి. యిడీ. చదవకూడదని మేమందరం గట్టిగా శపథం చేసుకొన్నాం.

★

20 రూపాయలకే
ఒక మంచి రేడియో!
5 వాల్వులు! 3 బాండ్లు! ఏ. సి. కరెంటు రేడియో! లేక డ్రైబ్యాటరీ రేడియో!
అన్ని ఫారిన్, ఇండియన్ స్టేషన్లు అందుకొనేది! వుడెన్ కాబినెట్!
స్పీకరు, పికప్ వాడవచ్చును.
రేడియో సప్లయి స్కీమ్ వివరములకు ఈ రోజుననే వ్రాయండి.
ఆంధ్రదేశమునకు బుష్ & మెరిల్ రేడియోల డిస్ట్రిబ్యూటర్లు:
నారాయణ్ రేడియో స్టోర్సు
(గవర్నరుపేట కాఫీహోటల్సు సెంటర్ మేడమీద)
గవర్నరుపేట : : బెజవాడ - 2

రిజిస్టర్డు నెం 2791 వేసవి కానుక టెలిగ్రాం: Swarnbhumi

గొప్ప బహుమతి

మీరు తప్పక ఒక బహుమతి గెలవాలి!
అన్ని బహుమతులు గ్యారంటీ చేయబడినవి.

అంతా సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు. 6555. మొదటి రెండు వరుసలు సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు. 1255. మొదటి ఒక వరుస సరిగా నున్న ప్రతి ఆన్సరుకు రు. 135. a, b or a, c సరిగానున్న ప్రతి ఆన్సరుకు రు. 20.

| | | | |
|---|---|---|---|
| a | b | | |
| c | | | |
| | | | |
| | | | |

ఇచ్చట చూపిన చదరంలో 6 నుండి 21 వరకు అంకెలు వాడి నిలువుగగాని, అడ్డముగగాని, అయిమూలలుగాగాని ఎటు కూడినను మొత్తం 54 వచ్చునట్లు వేయవలెను. ఒకసంఖ్య ఒకసారే వాడవలెను.

ఆఖరు పోస్టింగు తేది 16-4-54 ఫలితము 27-4-54

ప్రవేశరుసుము: ఒక ఎంట్రీకి రు. 1/-;

గతపోటీ ఫలితం

| | | | |
|---|---|---|---|
| 8 | 15 | 13 | 22 |
| 14 | 21 | 7 | 16 |
| 19 | 12 | 18 | 9 |
| 17 | 10 | 20 | 11 |

మొత్తం 58

4 ఎంట్రీలకు రు. 3/-లు, 8 ఎంట్రీల ప్రతి సెట్టుకు రు. 5/- రూల్సు: పై రేటుప్రకారం రుసుముతో సాదా కాగితం మీద ఎన్ని ఎంట్రీలైనను పంపవచ్చును. రుసుము మనియార్డరు ద్వారాగాని పోస్టల్ ఆర్డరు ద్వారాగాని, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాగాని పంపవలెను. ఢిల్లీలో ఒక పెద్ద బ్యాంకులో డిపాజిటు చేసిన సీల్డుసొల్యూషనుతో, లేక దానివరుసలతో సరిపోలియుండు సొల్యూషను లేక వరుసలు మాత్రమే సరియైనవిగా ఎంచబడును. అంతా సరిగా వచ్చిన సొల్యూషనులను బట్టి మారుచుండును. కానీ గ్యారంటి బహుమతులు మాత్రము మారవు. సొల్యూషనులో ఇంగ్లీషు అంకెలు మాత్రమే వాడండి. ఫలితములకుగాను ఎంట్రీలతో స్వంత అడ్రసు వ్రాసి టిక్కెట్టు అంటించిన కవరు పంపవలెను. సెక్రటరీ తీర్పు న్యాయము గాను లా ప్రకారము బద్ధమైనదిగాను వుండును. మీ ఎంట్రీలు రుసుములు దిగువ అడ్రెసుకు పంపండి:-

**Capital Traders Regd, (16) Post Box 1475, Ch Chowk, Delhi**